ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :209 ఆదివారం మే 24 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# దేశాన్ని దహిస్తున్న భానుడు

●రానున్న వారం రోజులూ ఉక్కపోతే

●వడగాలుల ముప్పుపై హెచ్చరిక





న్యూఢిల్లీ, మే 23 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం ఎనిమిది గంటలకే ఎండలు భగభగ మండిపోతుండటంతో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. రహదారులు మధ్యాహ్నం సమయాల్లో నిర్మానుష్యంగా మారుతున్నాయి. వడగాలుల తీవ్రతతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికే పలు జిల్లాల్లో 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కూడా వడగాలులు, ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. పలు ప్రాంతాల్లో ప్రజలు చలివేంద్రాలు, నీటి కేంద్రాలపై ఆధారపడుతున్నారు. భారత వాతావరణ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో తొలి 50 నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని అనేక నగరాలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే అత్యధిక నగరాలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వడగాలుల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## తెలంగాణ పోలీసింగ్‌కు ఏఐ టెక్నాలజీ



✦ఆధునిక వ్యవస్థల అనుసంధానంపై డీజీపీ సమీక్ష

✦స్మార్ట్ పోలీసింగ్ కోసం ప్రత్యేక టెక్ టీమ్ ఏర్పాటు

✦సీసీటీఎన్ఎస్, హెచ్ఆర్ఎంఎస్ సమగ్ర అనుసంధానం

✦ప్రజలకు వేగవంతమైన సేవల లక్ష్యంగా చర్యలు

హైదరాబాద్, మే 23 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థను మరింత స్మార్ట్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికత వైపు కీలక అడుగులు వేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పోలీసింగ్‌లో విస్తృతంగా వినియోగించేందుకు రాష్ట్ర పోలీస్ కార్యాలయంలో డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్ శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న సీసీటీఎన్ఎస్, హెచ్ఆర్ఎంఎస్, హాక్ఐ వంటి డిజిటల్ వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసే అంశంపై అధికారులు సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్

2

## నిమ్స్‌కు అరుదైన వైద్య ఘనత



-2 వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తి

-వైద్య బృందాన్ని సన్మానించిన మంత్రి దామోదర రాజనరసింహ

-ఆరోగ్యశ్రీతో పేదలకు ఉచిత అవయవ మార్పిడి సేవలు

-అవయవ మార్పిడి కేంద్రంగా టిమ్స్ అభివృద్ధి

2

## ఏపీలో హరిత విప్లవం



2

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భార్య హత్య





-ఉరివేసుకున్నట్లు చిత్రీకరించిన భర్త

-ఖమ్మం జిల్లాలో కలకలం రేపిన ఘటన

-హత్య కోణంలో పోలీసుల విచారణ

ఖమ్మం, మే 22 (మనప్రజాప్రతినిధి): ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను భర్తే హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య అనంతరం ఆమె ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి నిందితుడు పరారైనట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర

2

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల( మనప్రజాప్రతినిధిదినపత్రిక) వాసవి క్లబ్ మనిత క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం దగ్గర బాటసారులకు దాదాపు 1000 మందికి మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు. చేతుల మీదుగా మజ్జిగ పెరుగన్నం చల్లని నీరు పంపిణీ చేయనైనది ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్నవారు పోలిశెట్టి వెంకటేశ్వర్లు రేణుక దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వాసవి క్లబ్ సెక్రటరీ కొత్త రాము ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు మరియు తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ మరియు కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు .కొత్త లక్ష్మణ్ . ఊట్కూరు నటరాజు .కందిబండ శ్రీనివాసరావు. భోనగిరి అంజయ్య .ఉప్పల పుల్లయ్య.వనిత క్లబ్ సెక్రటరీ ఊర్మిళ ట్రెజర్ జగని శ్రీవాణి .మరియు సభ్యులు పాల్వాయి గోపాలకృష్ణ. గుంటూరు శ్రీనివాస్ .రేపాల మహంత్ సాయి.తాళ్లూరు శ్రీనివాస్. కన్నెగుళ్ల శ్రీనివాస్ .వీరమల్ల శ్రీనివాస్ .పాల్గొన్నారు.



## యాదాద్రిలో ఆధ్యాత్మిక మహాప్రాజెక్ట్



-ఉరివేసుకున్నట్లు చిత్రీకరించిన భర్త

-ఖమ్మం జిల్లాలో కలకలం రేపిన ఘటన

-హత్య కోణంలో పోలీసుల విచారణ

యాదాద్రి, మే 23 (మనప్రజాప్రతినిధి): ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద సంప్రదాయ పరిరక్షణతో పాటు యాదాద్రిని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. వేద పాఠశాలతో పాటు యాదాద్రి టెంపుల్ సిటీ పరిధిలో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. మొత్తం రూ.99.55 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులు యాదాద్రి రూపురేఖలను పూర్తిగా మార్చనున్నాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రిని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం పేర్కొన్నారు. భక్తులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు వేద సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి అభివృద్ధి తెలంగాణ ఆధ్యాత్మిక చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ భారీ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల విధానంలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించనున్నారు. ఈ సముదాయంలో యాగశాలలు, హోమ మండపాలు, వేద అధ్యయన కేంద్రాలు, గోశాల వంటి ప్రత్యేక

2

# తెలంగాణ పోలీసింగ్‌కు ఏఐ టెక్నాలజీ

మొదటి పేజీ తరువాయి



సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.పోలీస్ శాఖలో డేటా సమన్వయం, నేరాల విశ్లేషణ, సిబ్బంది నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఏఐ సాంకేతికత కీలక పాత్ర పోషించనుందని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆధునిక టెక్నాలజీ సహాయంతో నేర నియంత్రణను మరింత బలోపేతం చేయడంతో పాటు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని డీజీపీ సూచించారు. ఈ క్రమంలో ప్రత్యేక టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసి వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర పోలీసింగ్ వ్యవస్థను దేశంలోనే అత్యాధునికంగా తీర్చిదిద్దే దిశగా సాంకేతిక మార్పులు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.హాక్‌ఐ యాప్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను మరింత విస్తరించడంతో పాటు పోలీస్ శాఖ అంతర్గత వ్యవస్థలను కూడా డిజిటల్ పద్ధతుల్లో సమగ్రపరచాలని సమావేశంలో సూచించారు. పోలీస్ శాఖలో పారదర్శకత, వేగం, సమన్వయం పెంచడంలో ఈ ఆధునిక విధానాలు కీలకంగా మారనున్నాయని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ పోలీసింగ్ అమలుకు తెలంగాణ పోలీస్ శాఖ ఇప్పటికే పలు ఆధునిక కార్యక్రమాలు చేపట్టిందని, ఇప్పుడు ఏఐ సాంకేతికతతో మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కార్యాచరణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భార్య హత్య

మొదటి పేజీ తరువాయి

కలకలం రేపింది. మృతురాలు మీనాక్షి, భర్త శివాజీ 14 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజ్ సమీపంలోని గోల్ తండాలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. బయటకు సాధారణ కుటుంబంలా కనిపించినా, ఇంట్లో తరచూ గొడవలు జరిగేవని బంధువులు చెబుతున్నారు.ఇటీవల ఇంటిపై సుమారు రూ.80 లక్షల రుణభారం ఉందని, మీనాక్షి పేరుపై కోటి రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ ఉండటంతో డబ్బుల కోసం ఈ హత్య జరిగి ఉండొచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యను చిత్రహింసలకు గురిచేసి చివరకు హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా శివాజీ తన భార్యపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. మీనాక్షిని కిందపడేసి పిడిగుద్దులతో కొట్టిన దృశ్యాలను బంధువులు బయటపెట్టారు. భర్త తరచూ ఆమెను హింసించేవాడని, అతడి ప్రవర్తన చాలా దారుణంగా ఉండేదని ఆరోపిస్తున్నారు. కుటుంబ కలహాల పేరుతో సంవత్సరాలుగా ఆమె మానసిక, శారీరక వేధింపులు ఎదుర్కొంటున్నట్లు మృతురాలి బంధువులు తెలిపారు. ఈరోజు మీనాక్షి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, భర్త శివాజీ ఆమె ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే ఈ హత్య జరిగిందా లేదా మరేదైనా వ్యక్తిగత కారణం ఉందా అనే దానిపై సమగ్ర విచారణ జరపాలని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనతో గోల్ తండాలో విషాద వాతావరణం నెలకొంది.

# ఏపీలో హరిత విప్లవం

మొదటి పేజీ తరువాయి



అమరావతి, మే 23 (మనప్రజా ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, పర్యావరణ హిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ హరిత ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టితో అటవీ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిం చడమే ఈ మహత్తర కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాలు నిర్వహించేందుకు అటవీ శాఖ ముమ్మర సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు మహిళా సంఘాలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరూ ఈ హరిత సమరంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తోంది.జూలై, ఆగస్టు వర్షాకాలాన్ని పూర్తిగా వినియోగించుకునేలా అటవీ శాఖ కార్యాచరణ రూపొందించింది. డ్రోన్ల సాంకేతికత, ప్రత్యక్ష చల్లింపు పద్ధతులు, మానవ వనరుల సహాయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా విత్తనాల పంపిణీ చేపట్టనున్నారు. అడవులు, కొండప్రాంతాలు, ఖాళీ భూములు, పర్యావరణ పరిరక్షణ అవసరమైన ప్రాంతాల్లో ఈ సీడ్ బాల్స్ చల్లేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెంపు, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత సాధన ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, భూసారాన్ని కాపాడటం, వర్షపాతం పెంపు, పక్షులు మరియు వన్యప్రాణులకు సహజ వాతావరణం కల్పించడం వంటి అనేక ప్రయోజనాలు ఈ కార్యక్రమం ద్వారా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు.అటవీ శాఖ అధికారులు ఇప్పటికే జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశారు. విత్తనాల ఎంపిక నుంచి వాటి తయారీ, నిల్వ, పంపిణీ వరకు ప్రతి దశను శాస్త్రీయంగా అమలు చేయనున్నారు. స్థానిక వాతావరణానికి అనుకూలమైన మొక్కల విత్తనాలను ఎంపిక చేసి పెద్ద ఎత్తున సీడ్ బాల్స్ తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మనమందరం చల్లే ప్రతి విత్తన బంతి భవిష్యత్తు తరాలకు ఇచ్చే జీవ హామీ" అని పేర్కొన్నారు. పచ్చని ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# నిమ్స్‌కు అరుదైన వైద్య ఘనత

మొదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, మే 22 (మనప్రజాప్రతినిధి): సీబీఎస్‌ఈ అనుబంధ విద్యాసంస్థల్లో త్రిభాషా విధానాన్ని తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విద్యా సంవత్సరంలో తొమ్మిదో తరగతి నుంచే త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సీబీఎస్‌ఈ నిర్ణయించగా, దీనిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ప్రముఖ సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. త్రిభాషా విధానం అమలుతో విద్యార్థులపై అదనపు ఒత్తిడి పడే అవకాశముందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే పాఠ్యభారం ఎక్కువగా ఉన్న సమయంలో ఒక్కసారిగా మూడు భాషలు నేర్చుకోవడం విద్యార్థులకు కష్టమవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని వాదించారు. ఈ అంశంపై స్పందించిన సుప్రీంకోర్టు కేసును వచ్చే వారం విచారణకు తీసుకుంటామని తెలిపింది. సీబీఎస్‌ఈ ఇటీవలే త్రిభాషా విధానంపై అధికారిక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ జూలై 1 నుంచి మూడో భాష బోధన ప్రారంభం కానుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ2020, నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్2022 ప్రకారం ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్1, ఆర్2, ఆర్3 విధానాల కింద త్రిభాషా బోధన కొనసాగుతుంది. మూడు భాషల్లో కనీసం రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా ఉండాలని సీబీఎస్‌ఈ స్పష్టం చేసింది. మూడో భాషగా మరో భారతీయ భాషను లేదా విదేశీ భాషను ఎంపిక చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించారు. త్రిభాషా విధానం కోసం సీబీఎస్‌ఈ మొత్తం 42 భాషలను ఎంపిక చేసి వాటికి సంబంధించిన సిలబస్ రూపొందించింది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన భాషలను విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చు. వచ్చే ఏడాది పదో తరగతిలో కూడా త్రిభాషా విధానం అమల్లోకి రానున్నప్పటికీ, దీనికి ప్రత్యేక బోర్డు పరీక్ష నిర్వహించబోమని సీబీఎస్‌ఈ వెల్లడించింది. మూడో భాషకు సంబంధించిన మార్కులను అంతర్గత మూల్యాంకనం ఆధారంగా తుది ఫలితాల్లో కలుపుతామని బోర్డు తెలిపింది.

# యాదాద్రిలో ఆధ్యాత్మిక మహాప్రాజెక్ట్

మొదటి పేజీ తరువాయి



సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో ఈ వేద పాఠశాల కీలక కేంద్రంగా నిలవనుందని పండితులు అభిప్రాయ పడుతున్నారు.ఇదే కార్యక్రమంలో రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణ పనులకు కూడా భూమిపూజ జరిగింది. అలాగే కొండపై స్వామివారి నిత్య కల్యాణోత్సవాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం నిర్మించనున్నారు. భక్తుల రాకపోకలకు మరింత సౌకర్యంగా వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ కానోపీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. యాదాద్రికి రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే యాదాద్రి దేశంలోనే అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఒకటిగా నిలవనుందని భావిస్తున్నారు.

# భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం

-అమెరికా విదేశాంగ కార్యదర్శికి మోదీ స్వాగతం

-ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు

-ప్రపంచ శాంతి, భద్రత అంశాలపై సమాలోచనలు

-గ్లోబల్ మేలుకోసం కలిసి పనిచేస్తామన్న భారత్-అమెరికా



3

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందజేసిన కొమ్మూరి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,దుల్మిట్ట మండలం,లింగాపూర్ గ్రామానికి చెందిన దూలం మల్లేష్ గౌడ్ కి ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో,ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరిన వెంటనే స్పందించి ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి,మాట్లాడుతూ,పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రజా పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అలాగే అవసరంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మృతదేహం లభించిన ఘటన... స్థలం పరిశీలించిన ఎస్పీ నరసింహా ఐపీఎస్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయంహంతకులను పట్టుకోవడానికి 5 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశాం. హంతకులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాం.పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపిస్తాం, బెయిల్ లభించకుండా చేస్తాం. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్.హత్యకు గురైన యర్కారం గ్రామానికి చెందిన మధు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు ఎస్పి నరసింహా ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహా ఐపిఎస్ మృతుని బంధువులతో మాట్లాడినారు.



హంతకులను త్వరగా పట్టుకుంటాం కేసును అన్ని కోణాల్లో పటిష్టంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుంది అని బంధువులకు ఎస్పి హామీ ఇచ్చారు. అంతరం మీడియాతో మాట్లాడారు.సూర్యాపేట జిల్లా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి యర్కారం గ్రామ శివారులో రోడ్డు పక్కన కల్వర్టు క్రింద గోనె బస్తాలో శవం ఉన్నదన్న సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని బయటికి తీశారు. గోన సంచిలో దొరికిన మృతి దేహం యర్కారం గ్రామానికి చెందిన చింతలపాటి మధు గా గుర్తించి బంధువులను పిలిపించి నిర్ధారించడం జరిగినది ఎస్పి నరసింహా తెలిపినారు. కాగా చింతలపాటి మధు శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళాడని ఆచూకీ తెలియడం లేదని సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు అతని భార్య ఫిర్యాదు చేసింది మొదటగా ఈ ఫిర్యాదు పై మిస్సింగ్ కేస్ నమోదు చేసి, హత్య కేసుగా మార్పు చేయడం జరిగింది ఈ కేసును సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు డి.ఎస్.పి ప్రసన్నకుమార్ పర్యవేక్షిస్తున్నారు, నిందితులను పట్టుకోవడం కోసం 5 ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేశాం, నిందితులను పట్టుకుని కఠిన శిక్షలు పడేలా త్వరితగతిన దర్యాప్తు చేస్తాం అన్నారు. నిందితులపై పీడి యాక్ట్ పెట్టి బెయిల్ దొరకకుండా జైలులోనే ఉండేలా కృషి చేస్తామని అన్నారు. సంఘటనపై టెక్నికల్ ఆధారాలు సాక్షుల ఆధారాలు బలంగా నమోదు చేస్తామని అన్నారు.చట్టవుల్లంఘన చర్యలకు పాల్పడుతూ భౌతిక దాడులు చేస్తూ హత్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు అమలవుతాయని పోలీసులు అత్యంత వేగంగా కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలో గతంలో జరిగిన హత్య కేసులలో నిందితులకు శిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసు పట్టిష్టంగా దర్యాప్తు చేస్తున్నామని నిందితులను త్వరగా పట్టుకుని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.అనంతరం మృతదేహం లభించిన సంఘటన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.

# జనగామ పట్టణంలో ఎమ్మెల్యే పల్లా విస్తృత పర్యటన




## -అభివృద్ధి పనుల పరిశీలన..అధికారులకు ఆదేశాలు
## -రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను
## -జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.జనగామ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,శని వారం రోజున విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని స్మశాన వాటికల అభివృద్ధి,రైల్వే స్టేషన్ పరిసరాల్లో జరు గుతున్న పనులను పరిశీలిస్తూ సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పల్లా ముందుగా నెహ్రూ పార్క్ సమీపంలోని స్మశాన వాటికను సందర్శించారు.అక్కడ జరుగుతున్న సుందరీకరణ పనుల పురోగతిపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలు సుకుని,పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే ఇరవై తొమ్మిదవ వార్డులోని స్మశాన వాటిక సమస్యపై ఎమ్మెల్యే స్పందించారు. అక్కడ స్థల లభ్యతను బట్టి ప్రజలకు ఉపయోగపడేలా పార్కు లేదా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. అనంతరం జనగామ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జనగామ స్టేషన్‌లో కొన్ని ముఖ్యమైన రైళ్లు ఆగకపోవడం,రైళ్లు సమయానికి రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్పందించారు.రైళ్ల స్టాపేజీలు,సమయ పాలనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి రైల్వే జనరల్ మేనేజర్‌కు ప్రత్యేక వినతిపత్రం అందజేస్తానని తెలిపారు.జనగామలో మరిన్ని రైళ్ల స్టాపేజీల కోసం గట్టిగా కృషి చేస్తానని,ప్రయా ణికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే,హామీ ఇచ్చారు.

# పేరు మార్పిడి చేసిన రెవెన్యూ ఉద్యోగిని సస్పెండ్ చేయాలి




మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 23:తమ తండ్రి కొనుగోలు చేసిన భూమిని , మేము కాస్తులోఉన్న అక్రమంగా తన పేరున ఎక్కించుకున్న రెవెన్యూ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాసాయిపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన కుటుంబ సభ్యులు వివరాలకు వెళితే మాసాయిపేట మండల పరిధిలోని పోతన్ పల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య గ్రామంలో గల సర్వే నెంబర్ 203 లో 0-25 గుంటల భూమిని 1993 కొనుగోలు చేసినాడు, అప్పటి నుండి వాళ్లు వ్యవసాయం చేస్తూ, కబ్జాలో ఉన్నారు . ఇట్టి భూమిని రెవెన్యూ శాఖలో,మా పాలోలు అయినటువంటి వ్యక్తి,రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తున్న బర్రె బాబు అక్రమంగా మాకు తెలియకుండా తన పేరున రికార్డుకు నమోదు చేయించుకున్నాడు అని.ఈ విషయం పై విచారణ జరిపి భూమిని అక్రమంగా తన పేరు పై నమోదు చేయించుకున్న, బర్రె బాబుని సస్పెండ్ చేసి మాకు తగున్యాయంచేయలని మాసాయిపేట తాసిల్దార్ కార్యాలయం ముందు కుటుంబ సభ్యులతో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేష్ మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ బాస్కర్ మాదిగ , బాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి.ని వివరణ కొరగా, పోతన్ పల్లి గ్రామనికి చెందిన బర్రె సత్తయ్య భూవివాదంపై తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని, విచారణ జరిపి, బాధితులకు తగు న్యాయం చేస్తామని తెలియజేశారు.

# భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం

న్యూఢిల్లీ, మే 23 (మనప్రజాప్రతినిధి): భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలకు సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా మోదీ, మార్కో రూబియో మధ్య సమాలోచనలు జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, భద్రతా సవాళ్లు, ఆర్థిక సహకారం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం పొందినట్లు సమాచారం. భారత్, అమెరికా దేశాలు ప్రపంచ మేలుకోసం భవిష్యత్తులోనూ కలిసి పనిచేస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర సహకారంతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే దిశగా ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో సహకారం మరింత బలోపేతం కానుందని భావిస్తున్నారు.ఇటీవల కాలంలో భారత్-అమెరికా సంబంధాలు మరింత బలపడుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత, ఇండో -పసిఫిక్ ప్రాంత భద్రత వంటి కీలక రంగాల్లో ఇరు దేశాలు ఇప్పటికే సన్నిహితంగా పని చేస్తున్నాయి. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కూడా భారత్‌తో భాగస్వామ్యానికి అమెరికా అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నట్లు సమాచారం. ప్రపంచ స్థాయిలో శాంతి, స్థిరత్వం కోసం భారత్‌తో కలిసి పనిచేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్-అమెరికా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సంబంధాలు ప్రపంచ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని దౌత్య వర్గాలు అంచనా వేస్తున్నాయి.

తరువాయి భాగం



# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 23: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మాసాపేట పట్టణ కేంద్రం లో చోటుచేసుకుంది, చేగుంట మండలం ఉల్లితిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కుకునూర్ రాజులు (48)తూప్రాన్ నుండి తన బైక్ పైన తన గ్రామానికి తిరిగి వస్తుండగా మాసాయిపేట్ బీజేపీ కార్యాలయం సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# ఐటీఐలో అడ్మిషన్ల కొరకు వాల్ పోస్టర్ విడుదల




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఐటీఐ అడ్మిషన్లను దృష్టిలో ఉంచుకుని, శనివారం రోజు గజ్వేల్ ఆర్డీవో చంద్రకళా చేతుల మీదుగా వాల్ పోస్టర్ విడుదల చేయడం జరుగుతుందని ప్రభుత్వ ఐ టి ఐ కుకూనూర్ పల్లి ప్రిన్సిపల్ డి వెంకట్ రమణ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో కార్యాలయాలలో ఉచిత అడ్మిషన్ రిజిస్ట్రేషన్ క్యాంపులను నిర్వహించడం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రచార పత్రాలు (పాంప్లెట్స్) కూడా విడుదల చేయడం జరిగిందని అలాగే, ప్రభుత్వం ప్రతిపాదించిన ఉచిత యూనిఫారం,నెలకు రూ.2,000 స్టైపెండ్ అందించే అవకాశమూ ఉందని. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు ఇంకా అందకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి సభాముఖంగా ప్రకటించిన విషయాన్ని విద్యార్థులకు గుర్తుచేశారు, ఇలాంటి సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని మండల కార్యాలయాలలో ఉచిత రిజిస్ట్రేషన్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. కాబట్టి, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థి, విద్యార్థినులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐటీఐలో చేరి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించాడం జరిగింది.అభ్యర్థులు దగ్గరగా ఉన్న ఉచిత రిజిస్ట్రేషన్ సెంటర్ కు మీ నిజధృవపత్రలతో ఫోటో, ఫోన్ నెంబర్, ఇ మెయిల్ ఐడి తో సంప్రదిస్తే వెంటనే మీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని ఆయన తెలియజేశారు.

# ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ గా విజయ్ కుమార్



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్ క పలువురు వైస్ చైర్మన్లను నియమించారు.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రానికి చెందిన కొమ్ము విజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇప్పటివరకు విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా, సిద్దిపేట జిల్లా చైర్మన్ గా పదవి బాధ్యతలను నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకే ఈ పదవి లభించింది అన్నారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ నా పైనమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయతో పాటు మంత్రులు వివేక వెంకట్ స్వామి, దామోదర్ రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్,నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంచేందుకు మే 14వ తేదీ నుండి తలపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా,నేరేడుచర్ల మండలం,కల్లూరు గ్రామంలో తేది.23.05.2026 న ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారనీ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, లతోపాటుగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉదయం రాగిజావ, వారానికి మూడుసార్లు కోడిగుడ్లతో కూడిన పౌష్టికాహారం అందిస్తారనీ, విశాలమైన తరగతి గదులు, పెద్ద ఆటస్థలం, డిజిటల్ విద్య, మంచి పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, పరిశుభ్రమైన తాగునీటి వసతి, బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉన్నాయనీ, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తుందనీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కర్యులర్ అంశాలతో పాటు, కంప్యూటర్ విద్య, రోబోటిక్స్, ఓరిగామి, క్రాఫ్ట్, క్రీడలు, తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామనీ, జడ్.పి.హెచ్.ఎస్ పెంచికల్ దిన్నె పిల్లల సమగ్రాభివృద్ధికి, సమతుల మానసిక వికాసానికి కృషి చేస్తుందనీ, నాణ్యమైన మానవవనరుల తయారీ కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చి తద్వారా పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల గురించి ఆంగ్లంలో మాట్లాడి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు తరువాత కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, అనిల్ కుమార్, సైదులు, లింగయ్య వివిధ రాజకీయ పక్షాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ విద్యార్థులకు మజ్జిగ, పెరుగన్నం పంపిణీ కార్యక్రమం



నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేసవి శిక్షణా శిబిరంనందు జీవన నైపుణ్యాలు- విలువలతో కూడిన విద్య పై ప్రత్యేక తరగతులను విద్యార్థులకు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను,ఒత్తిళ్లను సానుకూల దృక్పథంతో,సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించడానికి అవసరమైన మానసిక సామర్థ్యాలను ఇంకా వ్యక్తిగత ఎదుగుదలకు,వృత్తిపరమైన విజయానికి మరియు సజావుగాజీవించడానికి జీవన నైపుణ్యాలు ఎంతో దోహదపడతాయన్నారు కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించడమే కాకుండా,విద్యార్థులలో నైతికత, మానవతా విలువలు,మరియు క్రమశిక్షణను పెంపొందించే సమగ్ర బోధనను'విలువలతో కూడిన విద్య' అందిస్తుందని ఈ రెండు ప్రక్రియలు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా మంచి వ్యక్తిత్వం గలవారీగా విద్యార్థులను తీర్చిదిద్దుతాయన్నారు అనంతరం తమ పెళ్లి రోజును పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులు ప్రముఖన్యాయవాది చిత్రం విశ్వనాథ్ వారి సతీమణి ఉదయ్ శ్రీ సమ్మర్ క్యాంపుకు అధికసంఖ్యలో హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ క్లబ్ ఆధ్వర్యంలో వారికి వేసవి తాప ఉపశమనానికై మజ్జిగ పెరుగన్నం పంపిణీ చేశారు కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు బాలు మహేంద్ర, దొంతగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి బికోజి ఎం బాలు పీడీ ఎం యాదగిరి సరస్వతి సరిత పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర



నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక) ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని తెలంగాణ వ్యవసాయక కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు నేరేడుచర్ల మండలం ఫతేపురం గ్రామంలో పనిచేస్తున్న కార్మికులకి కనీసం వసతులు లేవు తాగటానికి మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని చట్టంలో పొందుపరిచిన మెడికల్ కిట్లు గుడారాలు పనిముట్లు అవన్నీ అధికారులు ఇవ్వటం లేదని అక్కడ ఉన్నటు వంటి అధికారులు నామమాత్రంగా కాలం గడుపుతున్నారని ఉపాధి హామీలో దాదాపుగా స్త్రీ పురుషులు ఇద్దరు సమానమే పనిని పొందటంలో పొందటంలో మాత్రం మహిళలు కార్మికులు ముందున్నారు ఉపాధి హామీ మహిళా కార్మికులభాగ స్వామ్యం పెద్ద ఎత్తున ఉన్నందున వారికి వచ్చిన కూలి డబ్బులు అధిక భాగంగా ఇంట్లో పిల్లలు చదువులకు వారి పౌష్టికాహారం అందించడానికి ఖర్చు చేస్తున్నట్లు పరిశోధనలు తేలాయని దీనివల్ల దేశ ఆర్థిక అభివృద్ధి పెరిగిందని స్వయాన దేశ ఆర్థిక నిపుణులు స్పష్టంగా చెప్పారని అలానే గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని సాధించిన ప్రగతి తక్కువేమీ కాదని ఇలాంటి సమయంలో ఈ పథకం లేకపోతే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతారని అంత గొప్ప ఈ పథకాన్ని రద్దుచేసి పేదలు పొట్ట కొట్టడం కాకుండా వారి వెన్నులో కత్తి దించడమే అవుతుందని ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచి కుటుంబాన్ని ఆదాయాన్ని పెంచడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలపై కూడా సానుకూలంగా ప్రభావం చూపిందని ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు కేటాయించాలని నిర్ణయించిందని ఇందులో లేబర్ కు 60 శాతం మెటీరియల్ కాంపౌండ్ కు 40 శాతం ఖర్చు పెట్టవలసిన ఉంటుంది ఉపాధి హామీ నిధులు ఇతర రంగాలకు వాడకూడదని చట్టం స్పష్టంగా చెప్పిందని ఉపాధి కూలీలకు పని ప్రాంతాలలో ఎండ వేడిమి ఉన్నప్పుడు సేద తీరడానికి గుడారాలు ఏర్పాటు చేయడం ఉపాధి పనిలో కూలీలకు వడదెబ్బ తగిలినప్పుడు ఫస్ట్ ఎయిడ్ కింద మెడికల్ కిట్లు తాగునీరు మజ్జిగ 100 రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీ గడ్డపారలు పనిముట్లు మార్చి నెల నుండి మే నెల వరకు చేసిన పనికి అదనంగా 30 సమ్మర్ అలవెన్స్ ఇవ్వడం....పని కోరిన 15 రోజులు లోపల పని కల్పించడం పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వడం చిన్న సన్న కారు రైతులు పొలాల్లో పండ్ల తోటల్లో పెంపకం రైతుల పొలాల్లో దాదాపు 108 రకాల ఇతర పనులు ఉపాధి కూలీల ద్వారానే చేసుకోవచ్చని చట్టంలో పొందుపరిచిన గ్రామీణ పేదలకు ఉపయోగపడే విధంగా యూపీఏ ప్రభుత్వం చట్టం చేసింది కానీ ఇక్కడ ఉన్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా కళ్ళు తెరిచి జిల్లా అధికారులు ఫీల్డ్ మీద కెళ్ళి పని ఎలా జరుగుతుంది అని చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పలికే భరత్ దోమకొండ మనోజ్ పార్ధనభోయిన వెంకటమ్మ సావిత్రమ్మ సుష్మ చిత్రం సోమిరెడ్డి నర్సిరెడ్డి నాగమణి రవి రంగారెడ్డి జగన్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మే 5న చలో హైదరాబాద్ తరలి రండి

నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)టి యు సి ఐ మే 25 వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ ఉత్తమ్ పద్మావతి నగర్ లో చేయడం జరిగింది. భవన కార్మికుల పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ ఏజెన్సీల రద్దుకై సహజ మరణానికి 5 లక్షల పెంపుకై చలో హైదరాబాద్ ప్రదర్శన ధర్నా...60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. ప్రమాద ఇతర పథకాల అమల్లో ప్రైవేట్ ఏజెంట్లే రెవెన్యూ నిలిపివేయాలి ప్రైవేట్ సమస్యలతో నిర్వహించే ఆరోగ్య పరీక్షలను రద్దు చేయాలి ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యాన్ని కల్పించాలి. పెండింగ్ క్లాసులు వెంటనే పరిష్కరించాలి. రైతాంగం మాదిరి సహజ మరణానికి 5 లక్షలు ప్రకటించాలి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. లేబర్ అడ్డాలలో వేసవి కాలంలో కార్మికుల షెల్టర్లు మంచినీళ్లు సౌకర్యం కల్పించాలి ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం టియుసిఏ అనుబంధంఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు షేక్ రజాక్ కృష్ణన్న, జిల్లా నాయకులు వాసపల్లయ్య హుజూర్నగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు బైరం ఆనంద్, సైదులు అంబటి బిక్షం, విజయ్, రంగయ్య లక్ష్మయ్య వాస కరుణాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది



## కొలనూరులో ఘోర అగ్నిప్రమాదం..



బూడిదైన ఈత, తాటివనం!మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల మే ,23:రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులో గౌడ సంఘానికి చెందిన భూమిలో గౌడ కులస్తులు ఈత వనం తాటివనం చెట్లు పెంపకం చేపట్టి కల్లు గీసుకుంటూ జీవిస్తున్నారు వనం పక్కకు ఉన్న రైతు వరి కొయ్యలు అంటించగా అగ్ని చిలికి చిలికి అకస్మాత్తుగా ఈత తాటి వనం మంటల్లో చిక్కుకుంది. క్షణాల వ్యవధిలోనే మంటలు వనమంతటా వ్యాపించడంతో తాటి, ఈత చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. 60 కుటుంబాల జీవనాధారం బుగ్గిపాలు..ఈ ప్రమాదం స్థానిక గౌడ కులస్తులను కోలుకోలేని దెబ్బతీసింది. సుమారు 60 కుటుంబాలు ఈ వనంపైనే ఆధారపడి కల్లు గీస్తూ, తమ జీవనాన్ని సాగిస్తున్నాయి. చేతికొచ్చిన వనం కళ్ల ముందే బూడిదైపోవడంతో గీత కార్మికులు కన్నీరుమున్నీరవుతున్నారు. “మా పొట్ట కొట్టిన ఈ ప్రమాదం మమ్మల్ని రోడ్డున పడేసింది“ అంటూ బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సర్వస్వం కోల్పోయిన తమ కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి తమకు న్యాయం చేయాలని గౌడ సంఘం కులస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం..



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఅక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి..పోలీస్ కమిషనర్ సునీల్ దత్అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు. గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదేవిదంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్-బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు. పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు.సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్, ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ శ్రీహరి, ముత్తులింగం, సర్వయ్య, ఎస్సై లు పాల్గొన్నారు.

## వాహన దారులకు శిక్ష /జరిమానా విధించిన న్యాయస్థానం




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంమద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినమద్యం మత్తులో వాహనం నడుపుతున్న వారిలో ఒకరికి ఏడు రోజుల శిక్ష, 11 మందికి 10,100/- మరొకరికి 20,100/- రూపాయలు జరిమానా విధిస్తూ.. నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.నాగలక్ష్మి తీర్పు చెప్పారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని ఖమ్మం జైలు కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ కోర్ట్ కానిస్టేబుల్ సతీష్ ను ఇన్స్పెక్టర్ అభినందించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న
## కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



(మనప్రజాప్రతినిధి మే 23/052026):కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన మాదాడి విజయభాస్కర్ రెడ్డి , ఆయన ప్రజాసేవా తపన, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో, ఆనందాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.“ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కిజన్మదిన శుభాకాంక్షలు. మీ నాయకత్వం మరింత ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలవాలి” అని విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంరఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. రానున్న ఎన్నికలకు క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.



